సండే స్పెషల్





## బహుముఖ ప్రజ్ఞాశాలి నూతి శివానంద్

■ కళారంగంలో ప్రతిభ ■ కార్టూనిస్ట్, రచయిత, కవి, జర్నలిస్టు, కళాకారుడిగా ప్రత్యేకత గుర్తింపు
■ కార్మికక్షేత్రం బెల్లంపల్లిలో పుట్టి పెరిగిన శివానంద్ ■ ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీలో చోటు


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం ׀ 9 ఫిబ్రవరి 2025 ׀ ■ 12 పేజీలు




8లో

■ జిల్లాలో పెరుగుతున్న అసాంఘిక చర్యలు
■ దాడులతో భయానక వాతావరణం
■ ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు
■ పెరిగిన సెటిల్‌మెంట్‌లు..
■ వసూళ్లు, దాడులకు తెగబడుతున్న రౌడీమూకలు
■ కత్తులతో సంచారం.. ఆటోలు, బైక్‌లపై ప్రయాణం
■ నామమాత్రంగా పోలీస్ అటెండెన్స్ ■ మొగ్గలోనే తుంచేయాలని విజ్ఞప్తులు
■ సమాచారం ఇవ్వలంటున్న పోలీసులు

# రెక్కలు విప్పుతున్న రౌడీయిజం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మంచిర్యాల జిల్లాలో రౌడీయిజం రెక్కలు విప్పుతున్నదా..? నల్లనేలలో మరుగునపడిన రక్తచరిత్ర మళ్లీ పురుడుపోసుకుంటున్నదా..? కత్తుల కోలాటానికి మరోసారి మంచిర్యాల నగరం ప్రత్యక్ష సాక్షి కాబోతున్నదా..? అన్న ప్రశ్నలకు ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు అవుననే సమాధానం ఇస్తున్నాయి.. ఇటీవల రెండు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పరస్పర దాడులకు పాల్పడం.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో పాత రౌడీల పేర్లు చెప్పుకుని కొందరు యువకులు నయా గ్యాంగులకు తెరతీశారని తెలుస్తున్నది.. కత్తులతో సంచరిస్తూ.. ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్న అల్లరి మూకలు అదును చూసి, గ్యాంగులతో కలిసి ప్రత్యక్షదాడులకు పాల్పడుతున్నాయి. ఇటీవల వరుసగా జరుగుతున్న సంఘటనలు సామాన్య ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రౌడీ గ్యాంగ్‌లను మొగ్గదశలోనే తుంచివేయాలన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

## ఢిల్లీ ప్రజల తీర్పు హర్షణీయం

■ ఢిల్లీ ప్రజలు 'ఆప్'ను చీపురుతో సహా ఊడ్చేశారు..
■ వికసిత్ భారత్‌కే జై కొట్టిన ఢిల్లీ ప్రజలు
■ బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి
■ ఉమ్మడి జిల్లాలో బీజేపీ శ్రేణుల సంబురాలు



అవినీతిమయమైన ఆప్‌ను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై ఆయన శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు. రోజు రోజు కూ కాంగ్రెస్ కనుమరుగవుతోందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన మాదిరిగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోందన్నారు.

## నేడు గూడెం సత్యదేవుడి కల్యాణం

దండేపల్లి మండలంలోని గూడెం శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో కల్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవానికి ఆలయం ముస్తాబైంది. ఆదివారం సాయంత్రం గోధూళిక సముహూర్తాన వైష్టవ సంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్చరణ నడుమ కల్యాణం నిర్వహించనున్నారు.







## కన్నాల అడవుల్లోనే పెద్దపులి సంచారం

■ బెల్లంపల్లి అడవుల్లో సంచారం ■ స్థానికుల భయాందోళన
■ అటవీ అధికారులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న పెద్దపులి
■ పులి సంచారాన్ని తెలుసుకునేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు

గత పది రోజులుగా బెల్లంపల్లి కన్నాల అడవిలో సంచరిస్తున్న పెద్దపులి ఇక్కడే స్థిరపడింది. ఈ పరిసర ప్రాంతాల్లోనే సంచరిస్తుంది. కన్నాల ప్రాంతంలో అడవి పందుల సంచారం ఎక్కువగా ఉంటుంది. దీంతో పెద్దపులి కూడా అదే ప్రాంతంలో సంచరిస్తుంది. పది రోజుల క్రితం కొమరం భీం అటవీ ప్రాంతం నుంచి బెల్లంపల్లి అడవుల్లోకి పులి వచ్చింది. పెద్ద బుగ్గ, చిన్నబుగ్గ, వరి పేట, పెద్దనాపల్లి సరిహద్దు ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుంది. దీంతో సమీప ప్రాంతాల ప్రజలు భయం భయంతో వణికిపోతున్నారు.

## హజ్ యాత్రికులు తెలంగాణ బాగోగుల కోసం 'దుఆ' చేయాలి




■ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ గులాం అఫ్జల్

- వివరాలు 12లో

## ముధోల్‌లో పురాతన.. నాణేలు లభ్యం

350 సంవత్సరాల కాలం నాటివిగా గుర్తింపు



వివరాలు 12లో

### వన మహోత్సవం నాటికి

# మొక్కలను సిద్ధం చేయాలి

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ - అంగన్వాడీ కేంద్రం తనిఖీ**



**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం దిలావార్ పూర్ మండలంలోని న్యాలోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో గల నర్సరీని సందర్శించి నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరును, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్వాడి టీచర్‌ను అభినందించారు. అంగన్వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో అదనపు కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలో గల చెత్త సెరిగేషన్ కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సరిగేషన్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో నిర్మల్ సిడిపిఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.



### గంగాపూర్ జాతరకు

## పటిష్ట భద్రత ఏర్పాట్లు

**కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ శ్రీనివాస్ రావు**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
గంగాపూర్ జాతరకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, ఏఎస్పీ చిత్తరంజన్ లతో కలిసి గంగాపూర్ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వాహనాల పార్కింగ్, భారీకేడ్లు, తాగునీరు, తాత్కాలిక మూత్రశాలలు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇందుకోసం ఇద్దరు డీఎస్పీలు, ఆరుగురు సీఐలు మొత్తం 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం స్వామి వారిని కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కరుణాకర్, ఎస్ఐ చంద్రశేఖర్ ఉన్నారు.

# కారుని ఢీకొట్టిన లారీ.. ఒకరికి గాయాలు

**లారీలో దొరికిన పీడీఎస్ బియ్యం**



**ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
బియ్యంలోడ్‌తో వెళ్తున్న లారీ భైంసా పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఓ కారును ఢీకొట్టి పోలీసులకు పట్టుబడింది. బియ్యం లోడ్‌తో భైంసా మీదుగా వెళ్తున్న లారీ పట్టణ కేంద్రంలోని శివాజీ చౌక్‌లో యూ టర్న్ తీసుకుంటున్న ఓ కారుని యాక్సిడెంట్‌చేయగా కారు డ్రైవర్‌కి నుదుటిపై గాయాలయ్యాయి. ఇది గమనించిన స్థానికులు గాయాలపాలైన కారు డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు లారీని పట్టుకొని సీజ్ చేవారు. లారీలో ఉన్న లోడ్ పరిశీలించగా అందులో ఉన్నది పీడీఎస్ బియ్యంగా గుర్తించారు. వెంటనే సంబంధిత డీటీ, సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చారు. దాదాపు 30 టన్నుల పైనే పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తున్నాయన్న విషయాలు పూర్తి దర్యాప్తులో తేలుతాయని ఏఎస్పీ అవినాష్ కుమార్ పేర్కొన్నారు.

# కన్నాల అడవుల్లోనే పెద్దపులి సంచారం





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
గత పది రోజులుగా బెల్లంపల్లి కన్నాల అడవిలో సంచరిస్తున్న పెద్దపులి ఇక్కడే స్థిరపడింది. ఈ పరిసర ప్రాంతాల్లోనే సంచరిస్తుంది. కన్నాల ప్రాంతంలో అడవి పందుల సంచారం ఎక్కువగా ఉంటుంది. దీంతో పెద్దపులి కూడా అదే ప్రాంతంలో సంచరిస్తుంది. పది రోజుల క్రితం కొమరం భీం ఆసిఫాబాద్ అటవీ ప్రాంతం నుంచి బెల్లంపల్లి అడవుల్లోకి ఈ పులి వచ్చింది. పెద్ద బుగ్గ, చిన్నబుగ్గ, వరి పేట, పెద్దనాపల్లి సరిహద్దు ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తుంది. దీంతో ఈ ప్రాంతాల ప్రజలు భయం గుప్పిట్లో వణికిపోతున్నారు. మరో వైపు పెద్దపులి అటవీ అధికారులను పరుగులు పెట్టిస్తోంది. పులి పాదముద్రలను గుర్తించిన అటవీ అధికారులు పులి అడుగుజాడల అన్వేషణలో నిమగ్నమయ్యారు. పులి సంచారాన్ని తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.



## రేపటి నుంచి పలు రైళ్లు రద్దు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ఖమ్మం రైల్వేస్టేషన్ వద్ద నాన్ ఇంటర్ లాకింగ్ పనుల నేపథ్యంలో పలు రైళ్లను రద్దు చేసినట్లుమధ్య రైల్వే అధికారులు తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లోని సిర్పూరు కాగజ్‌నగర్, రెబ్బెన, బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్‌ల గుండా వివిధ ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లు ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు రద్దయ్యాయి. సికింద్రాబాద్ నుంచి సిర్పూరు కాగజ్‌నగర్‌కు (17233) వెళ్లే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10 నుంచి 20 వరకు, సిర్పూరు కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్(17234) వరకు వెళ్లే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి 21 వరకు రద్దు అయ్యింది. అలాగే కొచ్చి టూ కోర్బా ఎక్స్‌ప్రెస్ (22648) ఈ నెల 11,14,18 తేదీల్లో రద్దు అయ్యింది. కోర్బా టూ కొచ్చి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22647) ఈ నెల 13,16,20 తేదీల్లో రద్దు అయ్యింది. గోరఖ్‌పూర్ నుంచి కొచ్చికి వెళ్లే రప్తిసాగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12511) ఈ నెల 15,17 తేదీల్లో రద్దు అయ్యింది. అలాగే కొచ్చి టూ గోరఖ్‌పూర్‌కు వెళ్లే రప్తిసాగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12512) ఈ నెల 19, 20 తేదీల్లో రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇండోర్ నుంచి కొచ్చికి వెళ్లే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22645) రూటు మళ్లించినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

## తునికాకు టెండర్లు పిలవాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
తునికాకు సేకరణకు వెంటనే టెండర్లు పిలవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ కోరారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, భారత ప్రజాతంత్ర యువత సమాఖ్య ఆధ్వర్యంలో అటవీ అధికారులకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత జిల్లా ప్రజలకు తునికాకు సేకరణ రెండో పంటగా అతిపెద్ద ఆదాయ వనరుగా ఉందని తెలిపారు. ఏటా డిసెంబర్, జనవరిలో టెండర్లు పూర్తిచేస్తే, ఫిబ్రవరిలో కొమ్మకొట్టే పనులు పూర్తిచేస్తారన్నారు. ఇప్పటివరకు టెండర్ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో సేకరణదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారులు స్పందించి టెండర్లు పూర్తిచేసి, ఆకు సేకరణ పనులు చేపట్టాలన్నారు.

## విద్యా ప్రగతిపై సమావేశం



**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని పలు ప్రభుత్వ వసతిగృహాల్లో చదువు తున్న విద్యార్థుల పోషకులతో ఆయా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతిపై సమావేశాలు నిర్వహి స్తున్నారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతిపై వివరాలను ఉపాధ్యాయులు పోషకులకు అందిస్తున్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెరు గైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఉ పాధ్యాయులు తెలుపుతున్నారు. కార్యక్రమంలో భాగంగా శనివారం సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో పిఎం శ్రీ సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల పోశకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా ప్రగతి వివరాలు పోషకులకు తెలియజేశారు.



విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను పాటిస్తూ చక్కగా చదువుకుంటున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగీత, ఇతర ఉపాధ్యా యులు, పోషకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసన మండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరి కృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసన మండలి సభ్యుల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకులోబడి సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసీవింగ్ కౌంటర్, అనౌన్స్మెంట్ స్టేజ్ 1 క్రింద ఆర్.ఓ, ఎఆర్ఓ, స్టేజ్ 2లో ఆర్ఓలను త్వరగా నియమించాలని, ఈనెల 10వ తేదీ ఉదయం స్టేజ్ 1 ఆర్ఓ, ఎఆర్ఓలకు, మధ్యాహ్నం స్టేజ్ 2 ఆర్. ఓ. లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తమకు కేటాయించిన విధుల నిర్వహణ పై శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ పర్సనల్ (పి.ఓ, ఏ.పీ.ఓ.) లకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తయిందని, వారికి కేటాయించిన మండలాలలో బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల సహాయంతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సంబంధిత తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగునీరు, పారిశుధ్యం, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య సరి చూసుకోవాలని, మరమ్మతులు, పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీలోగా అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమం మండల కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో పూర్తి చేయాలని తెలిపారు. రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, కమ్యూనికేషన్ ప్లాన్‌లో భాగంగా పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్, రాజస్వ మండల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారుల కాంటాక్ట్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలకు సైతం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ఆర్.ఓ, ఏ.ఆర్.ఓ.ల జాబితా సిద్ధంగా ఉందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల తర్వాత సంబంధిత గుర్తింపు పొందినపార్టీల ప్రతినిధులతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కే జైకొట్టిన ఢిల్లీ ప్రజలు




**ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయం చారిత్రాత్మకమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. అవినీతిపరులను ప్రజలు ఇంటికి సాగనంపుతారనడానికి ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో దేశం సుభిక్షంగా ఉందని, ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ ను కోరుకున్నా రన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుతో భైంసా పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు స్థానిక ఎస్ఎస్ జిన్నింగ్ కార్యాలయంలో సంబురాలు జరుపుకున్నారు.

### భూ భారతి దరఖాస్తులను

# వెంటనే పరిష్కరించాలి

## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

భూభారతి (ధరణి) దరఖాస్తులను పరిశీలించి పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తహసీల్దార్‌ను ఆదేశించారు. శనివారం రెబ్బెన తహ సీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ధృవీకరణ పత్రాల కోసం వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా జారీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్, విరాసత్, పాలు పంపకం కోసం వచ్చే స్లాట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి వివాదాలు, పొరపాట్లను తావు లేకుండా దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పదోతరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల బోధన ప్రత్యేక చొరవ తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.




### రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో

# మంచిర్యాల విద్యార్థుల సత్తా

**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో మంచిర్యాల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్స్ వాలీ బాల్, త్రో బాల్, ఖోఖోలో మంచిర్యాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. చెస్ క్యారమ్‌లో కూడా జూనియర్లు ప్రథమ స్థానంలో నిలిచారు. 100 మీటర్ల పరుగులో మంచిర్యాల బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది.




# పొలాలకు వెళ్లే రోడ్ల కొలత



**నర్సాపూర్ (జి), ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పాత గ్రామం నుండి నాసిరాబాద్ కట్ట వద్దకు వెళ్లే రోడ్డు కొందరు ఆక్ర మించడంతో వ్యవసాయ రైతులకు దారి లేకుండా పోయింది. వారంరోజుల క్రితం గ్రామ రైతులు బ్రహ్మ త్ నారాయణ్, మాడేగాం దేవన్న, గంగరాంలు తహసీల్దార్ కార్యాలయంలో పొలాలకు వెళ్లే దారిని కొందరు ఆక్రమించారని ఫిర్యాదు చేశారు. శనివారం మండల సర్వేయర్ వేణు గోపాల్ సిబ్బందితో కలిసి రోడ్డు కొలతలు చేపట్టారు.

# రోడ్డు దాటుతుండగా భార్యభర్తలను ఢీకొట్టిన కారు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జున్ని క్రాస్ రోడ్డు సమీపంలో నేషనల్ హైవే-44 పైన శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భార్య జ్యోతికి తీవ్ర గాయలై సంఘటన స్థలంలోనే మృతి చెందింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు భర్త అంకుస్ గాయక్వాడ్(34) భార్య జ్యోతి(29) పిల్లలు ఆదిప్, అనన్యలు చంద్రాపూర్ జిల్లాకు చెందిన జీవితి (ఘుడ్ చందూర్) గ్రామం చంద్రపూర్ నుండి జున్ని గ్రామానికి తన బంధువుల ఇంటికి బస్సులో వచ్చారు. గ్రామానికి చేరుకొనే క్రమంలో హైవే రోడ్డుపై కాలి నడకన రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చిన గుర్తు తెలియని కారు ఢీ కొనడంతో భార్య భర్తకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో భార్య జ్యోతి సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. భర్త అంకుష్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో అక్కడికక్కడే భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు




# పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య ప్రతినిధి సిరిపురం సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, తల్లిదండ్రులు పిల్లల దైనందిన ప్రవర్తనను గమనిస్తూ వారి క్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కొరకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రపంచంలోనే మన దేశంలో పిల్లల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్యార్థులకు బాల్యం నుండి చదువుతో పాటు సామాజిక బాధ్యత, ఆటలు, కళలు ఇతర రంగాలలో వారికి గల ఆసక్తిని గుర్తించి ఆయా రంగాలలో వారు రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలకు టీం వర్క్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలని, కలిసి పని చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని తెలియజేయాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదల, ఏకాగ్రత, ఇష్టంతో కృషి చేసి సాధించాలని, ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను తెలివితో ఎదుర్కోవాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్య అభ్యసించిన ఎంతో మంది ఎన్నో రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాలలో నిలిచారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలు సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.







## వసతి గృహాల విద్యార్థుల పట్ల
# ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- వసతి గృహా విద్యార్థులకు అండగా ఉంటా
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- సాయికుంట ప్రాంతంలోని బాలుర సంక్షేమ వసతి
- గృహంలో కలెక్టర్ రాత్రి బస
- హాస్టల్ తనిఖీ చేసి వసతులపై ఆరా
- విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం
- విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్



**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి జిల్లాలోని మంచిర్యాల పట్టణం సాయికుంట ప్రాంతంలో గల వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి వంటశాల,



భోజనం తయారీ విధానం, గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. శారీరక కార్యకలాపాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల సంక్షేమంపై నెలవారి పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి శ్రీహరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కనకాపూర్ పాఠశాలను
# సందర్శించిన డీఈఓ



**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
లక్ష్మణ్‌చందా మండలంలోని కనకాపూర్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు అలాగే ఎఫ్ఎల్ఎన్ రిజిస్టర్లను పరిశీలించారు. మూత్రశాలలను, మధ్యాహ్న భోజన షెడ్‌ను పరిశీలించిన డిఈఓ అదనపు మూత్రశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఆత్మహత్య

**కడెం, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
కుటుంబ కలహాలతో వ్యక్తి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం కడెం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కొత్తూరు శంకర్(43) భూముల పంపకాల విషయంలో గొడవ జరుగగా మనస్థాపం చెంది ఈనెల 7న పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. అయితే శంకర్ పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు తెలిపారు.

# పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంచాలి

## మంచిర్యాల జోన్ డీసీపీ భాస్కర్



**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం పెంచేలా బాధ్యతగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని మంచిర్యాల జిల్లా డీసీపీ భాస్కర్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని అన్నారు. ఇరు వర్గాల ఫిర్యాదులను పరిశీలించి సత్వర న్యాయం అందించేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఫిర్యాదుదారులకు పోలీసులు అంటే నమ్మకం కలిగేలా ఉండాలని తెలిపారు. పట్టణంలో ప్రతిరోజు పెట్రోలింగ్ డ్యూటీని సక్రమంగా నిర్వహించాలన్నారు. కాలనీలో సీసీ కెమెరాలు అమర్చాలని తెలిపారు. సైబర్ నేరాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విధుల్లో అలసత్వం వహించకుండా బాధ్యతగా డ్యూటీని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్, ఎస్సైలు సంతోష్, లక్ష్మి ప్రసన్న, సిబ్బంది ఉన్నారు.

# జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

**బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం మండలంలోని చింతలసాంగ్వీ గ్రామంలోని ఆదివాసి యుత్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర కబడ్డి టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లాడుతూ



ప్రతీ ఒక్కరు చదువు తో పాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడే మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. నేర్చుకోవాలనే కోరిక, ఆడి గెలవాలనే పట్టుదల ఉంటే పల్లె నుంచి కూడా జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసిలు నర్సయ్య, మునేశ్వర్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, నాయకులు శివుడు, శేఖర్, గ్రామస్తులు భీమ్రావు, హన్మంతు, జగదీష్, లక్ష్మన్, భుమన్న, మరుతి ఆదివాసి యుత్ అద్యక్షుడు సిడం సుబాస్, యుత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# ఆబ్కారీ సీఐకి సన్మానం

**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని అబ్కారీ సర్కిల్ కార్యాలయంలో శనివారం నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రంగస్వామి గౌడ్‌ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ నిర్మల్ జిల్లా కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా శాలువలు, పూలమాలలతో ఆ కమిటీ ఆత్మీయ సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు ,తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు పి .గోపి గౌడ్ ,రాష్ట్ర కమిటీ నాయకులు పడాల రాజేందర్ గౌడ్, బాలాగౌడ్, వెంకట్, దశ గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా నాయకులు కీసర శ్రీనివాస్ గౌడ్, పాకాల చంద్రశేఖర్ గౌడ్ ,కొండ మురళి గౌడ్, తీగల శ్రీనివాస్ గౌడ్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిధుల కేటాయింపులో అన్యాయం

**ఉట్నూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సాధారణ ప్రజలతో పాటు ఆదివాసీలకు కూడా సరైన నిధులు కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం తనుష్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని కేబీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఆదివాసీలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయింపులు జరపాలని ఉన్న, కేంద్ర ప్రభుత్వం 8.6 గానూ కేవలం 2.66 కేటాయించి చేతులెత్తేసారన్నారు. కార్యక్రమంలో నాయకులు రూప్ దేవ్, భీంరావ్, శంకర్, యోగేష్ ఉన్నారు.

# వరంగల్ జిల్లా రవాణాశాఖ డిప్యూటీ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్ అరెస్ట్

- విదేశీ మద్యం, లగ్జరీ కార్లు, కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు
- దాదాపు రూ.5.29కోట్లకుపైగా ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు గుర్తింపు
- 16 ఓపెన్ ప్లాట్లు, మూడు ఖరీదైన ఇళ్లు
- ఐదు ప్రాంతాల్లో 15 ఎకరాల భూములు
- గతేడాది ఫిబ్రవరిలో ఆదిలాబాద్ నుంచి వరంగల్‌కు పుప్పాల శ్రీనివాస్ బదిలీ







**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి వరంగల్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) డాక్టర్ పుప్పాల శ్రీనివాస్‌పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)పై కేసు నమోదు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లుగా గుర్తించిన అధికారులు ఈమేరకు కేసు నమోదు చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై హన్మకొండ పలివేల్పులలోని శ్రీనివాస్ నివాసంతోపాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏసీబీ బృం దాలు శుక్రవారం ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో హనుమకొండలోని ఆయన నివాసంతో పాటు భీమారంలోని ఆర్‌టీఏ కార్యాలయం, హైదరాబాద్‌లోని సొంతిల్లు, స్వస్థలం జగిత్యాల తోపాటు కరీంనగర్‌లోని బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో హైదరాబాద్‌లోని విల్లాలతోపాటు పలు ఆస్తులకు సంబంధించిన పత్రాలను కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాల్లో దాదాపు రూ. 5లక్షల విలువ చేసే ఫారిన్ లిక్కర్‌ను కూడా గుర్తించినట్లుగా వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లుగా ప్రాథమిక నిర్ధారణ తర్వాత శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. సుమారు 10 గంటలపాటు ఆయనను విచారించారు. ఇంట్లోని పలు దస్తావేజులు పరిశీలించిన తర్వాత హసన్‌పర్తి మండలం చింతగట్టు క్యాంపులోని జిల్లా రవాణాశాఖ కార్యాలయానికి తీసుకుని వచ్చి పలు అంశాలపై సమాచారాన్ని సేకరించారు. అనంతరం తిరిగి ఆయనను ఇంటికి తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. ఈమేరకు శనివారం వరంగల్ ఏసీబీ కోర్టులో శ్రీనివాస్‌ను రిమాండ్ చేశారు. ఈ కేసులో విచారణను ఇంకా లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విచారణ వివరాలను స్వయంగా ఏసీబీ డీజీపీ వెల్లడించనున్నట్లు కూడా ప్రకటనలో స్పష్టం చేశారు.

**భారీగా ఆస్తుల గుర్తింపు..**

గతేడాది ఫిబ్రవరిలో వరంగల్ డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన పుప్పాల శ్రీనివాస్ అంతకుముందు ఆదిలాబాద్, హైదరాబాద్‌లో పని చేశారు. ఈ క్రమంలోనే భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఫిర్యాదులు అందగా.. ఈ మేరకు అధికా రులు సోదాలు నిర్వహించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం డీటీసీ అక్రమాస్తుల విలువ సుమారు రూ. 4.5 కోట్ల వరకు ఉండగా.. బయట మార్కెట్ వ్యాల్యూ ప్రకారం వాటి విలువ రూ. 15 కోట్లకుపైగానే ఉంటుందని అంచనా. ఇందులో ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 15 ఎకరాలకుపైగా వ్యవసాయ భూమితో పాటు 16 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయాల్సి ఉంది.



## వైభవంగా ప్రతిష్ఠాపనోత్సవాలు

**ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం కాలనీలో గణపతి, దేవి శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య మహాలింగ, నంది, ఆంజనేయ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. కాలనీకి చెందిన మహిళలు మంగళహారతులతో స్వామివారి విగ్రహ ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో హోమం నిర్వహించారు. ఆదివారం జలపుష్ప, ఫలధాన్యాది వాసాల కార్యక్రమం, సోమవారం విగ్రహాల ప్రతిష్ఠాపన, శిఖర, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో స్థలదాత లాలుభాయ్, కాలనీవాసీ మల్లికార్జున్, బీజేపీ నాయకుడు బాలాజీ సూత్రావే తదితరులున్నారు.

## ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

ఉద్యోగులందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అందుకు వారంతా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని జిల్లా సహకార అధికారి మోహన్ అన్నారు. జిల్లా సహకార ఉద్యోగుల సంఘం ఆదిలాబాద్ జిల్లా డైరీని జిల్లా సహకార అధికారి బి.మోహన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు సంద అశోక్ లు కలెక్టరేట్ ప్రాంగణం లోని జిల్లా సహకార శాఖ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ఉద్యోగులు సహకార శాఖ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సంద అశోక్ మాట్లాడుతూ సహకార శాఖలో ఉద్యోగులు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరిస్తాయి నని హామి ఇచ్చారు. సహకార శాఖ ఉద్యోగుల డైరీ ఉద్యో గులకు ఉపయోగపడే విధంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎ. నవీన్ కుమార్, సెక్రటరీ విక్రాంత్, రాష్ట్ర నాయకులు చిట్ల గంగాధర్, కార్యాలయ పర్యవేక్షకులు ఆత్మరం, శారద, ఉద్యోగులు సంతోష్, దిరేష్, సంజయ్, రజినీకాంత్, అమ్రేష్, దేవేందర్ మహిళా ఉద్యోగులు ఆరతి, లక్ష్మి, సుజాత, సవిత, ఆశాజ్యోతి, రజిత, శశికళ పాల్గొన్నారు.

# ‘నిర్మల్ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం’

**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి జిల్లా నాటినుంచి అనాదిగా అన్ని రంగాల్లో నిర్మల్ మార్గదర్శనం చేస్తూ వస్తోన్న చారిత్రక కీర్తిని సంరక్షించుకుంటూ ముందుకు సాగాలని నిర్మల్ సిటిజన్స్ ఫోరం కన్వీనర్ ఎంసీ లింగన్న సూచించారు. జిల్లాకేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి జిల్లాకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులు పెన్షనర్లు, కార్మిక, పాత్రికేయ సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా చారిత్రక వైభవం గొప్పదని తెలిపారు. జిల్లా పేరు ప్రతిష్టలు, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే వరుస ఘటనలు తాజాగా వెలుగులోకి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సమగ్రాభివృద్ధి అనే సమున్నత లక్ష్యం కోసం మొదటి నుంచి రాజకీయ, సాహితీ, సామాజిక రంగాల్లో దూసుకెళ్తున్న తరుణంలో ఇటీవలి ఘటనలు జిల్లా పేరు ప్రతిష్టలు భంగం కలిగించేలా ఉంటున్నాయని వాపోయారు. భవిష్యత్‌లో ఇవి పునరావృతం కాకుండా ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మల్లారెడ్డి మాట్లాడుతూ.. బాల్యం. నుంచే చిన్నారులకు. విలువలు నేర్పించాలని, స్వీయ సంరక్షణ అలవర్చాలని సూచించారు. ప్రముఖ చరిత్రకారుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కటకం మురళి మాట్లాడుతూ.. జిల్లా ప్రగతి కోసం అన్ని వర్గాల నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. జిల్లాలో రైల్వే లైన్



ఏర్పాటు, ఇంజినీరింగ్ కాలేజీ స్థాపన కోసం ప్రయత్నించాలన్నారు. జిల్లాలోని అన్ని అనుబంధ డిగ్రీ కళాశాలలు ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతున్నాయని, వీటిని తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి మార్చాలన్నారు.

# ఢిల్లీ ప్రజల తీర్పు హార్షణీయం

**ఆప్‌ను చీపురుతో సహా ఊడ్చేశారు - వికసిత్ భారత్‌కే జై కొట్టిన ఢిల్లీ ఓటర్లు**

**కాంగ్రెస్ పాలనను చూసి ఛీకొట్టిన ఢిల్లీ మేధావులు - బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

అవినీతిమయమైన ఆపన్ను ఢిల్లీ ప్ర జలు తిరస్కరించారని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై ఆయన శనివారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని తెలిపారు. రోజు రోజుకూ కాంగ్రెస్ కనుమరుగవుతోందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలన మాదిరిగానే రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రజలందరూ ప్రధాని మోదీ పాలనను కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీ గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

## భక్తులకు సౌకర్యాలు కల్పించాలి



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

గంగాపూర్ బాలాజీ వేంకటేశ్వరస్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అధికా రులను ఆదేశించారు. శనివారం ఎస్పీ డీవీ శ్రీనివాస రావు, ఏఎస్పీ చిత్తరంజన్‌తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఏర్పడిన ట్రాఫిక్ సమస్య పునరావృత్తం కాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయం వద్ద మెడికల్ క్యాంప్లను ఏర్పాటు చేసి అంబులెన్సులను అందుబాటులో ఉంచాలన్నారు.

**కలెక్టర్, ఎస్పీ పూజలు...**

జాతర ఏర్పాట్ల పరిశీలన అనంతరం కలెక్టర్ వెంకటేష్, ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు, ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్డీవో లోకేశ్వర్ బాలాజీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కరుణాకర్, డీఎల్పీవో ఉమర్ హుస్సేన్, బీపీఏ జీఎం శ్రీనివాస్, తహసీల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో శంకరమ్మ, డీఈ రాజన్న, ఎస్సైలు చంద్రశేఖర్, ఎంబడి శ్రీకాంత్, ఈవో బాపిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జయరాం పాల్గొన్నారు.

# ‘స్థానిక’ ఎన్నికల్లో సత్తా చాటాలి

**మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ - సిర్పూర్ నాయకులతో సమావేశం**

**సిర్పూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు తమ సత్తా చాటాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో సిర్పూర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ రావు చేతిలో సిర్పూర్ ఆగమైపోతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్ఎస్పీ నాయకత్వంలో సిర్పూర్‌లో గులాబీ జెండా



ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. సమావేశంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 'ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి'

## సంబరాలు చేసుకున్న కాషాం శ్రేణులు

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్ అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంతో పాటు, గోలేటిలో బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ప్రజలు ప్రజాస్వామ్యబద్ధమైన పాలన కోరుకున్నారని, అందుకే బీజేపీకి పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కోకన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్, బెల్లంపల్లి ప్రభారీ సుదర్శన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి, జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, మండల అధ్యక్షుడు రాంబాబు, పట్టణ అధ్యక్షుడు పసుపులేటి మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ శ్రేణుల విజయోత్సవాలు..

**నిర్మల్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం, గాంధీ చౌక్‌లో సంబురాలు జరుపుకొన్నారు. నాయకులు ఒకరి కొకరు మిఠాయి తినిపించుకున్నారు. బాణా సంచా కాల్చారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అయ్యన్నగారి రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మె రాజు, రాచకొండ సాగర్, కొరిపెల్లి శ్రవణ్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, ఆకుల కార్తిక్, సుంకరి సాయి, ఏడిపెల్లి నరేందర్, కొండాజీ శ్రవణ్, అజయ్, వెంకటేశ్, పతికే రమేశ్, లింబాద్రి తదితరులున్నారు.

### బీజేపీ శ్రేణుల సంబురాలు

**ఆదిలాబాద్ :** దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ గెలుపుతో నాయకులు శనివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలను ప్రలోభాలకు గురి చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఢిల్లీ ఎన్నికలలో మూడోసారి అధికార అంటూ విర్రవీగిన కేజ్రీవాల్‌ను ఘోరంగా ఓడించారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మరోసారి జీరోగా మిగిలిందన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉండడానికి కాంగ్రెస్ పార్టీకి అర్హత లేదన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యకర్తలు బాణసంచా పేల్చి స్వీట్లు పంచారు.



## యాసంగి సాగుపై అవగాహన



**కడెం, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** సదర్మట్ ఆయకట్టు కింద యాసంగి సాగుపై రైతులకు శనివారం మండలంలోని లింగాపూర్ గ్రామ రైతువేదికలో అవగాహన కల్పించారు. కడెం ప్రాజెక్ట్ డీఈ నవీన్ మాట్లాడుతూ.. సదర్మట్ కాలువ ద్వారా వారబందీ పద్ధతిన ఆరుతడి పంటలకు సాగునీటిని వి డుదల చేస్తామని తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ యాసంగిలో ఏయే పంటలు సాగు చేసుకోవాలో వివరించా రు. కార్యక్రమంలో ఏడీఏ సుజాత, తహసీల్దార్ ప్రభాకర్, ఏవో దినేశ్, లింగాపూర్, నచ్చేలాపూర్, మాసాయిపేట్, సారంగపూర్, అలగడప తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలకు 11న ఇంటర్వ్యూలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 11న టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ గ్లిట్జ్ కార్పొరేషన్‌లో ఉద్యోగాల కల్పనకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అతీక్ బేగం ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తయిన వారితో పాటు డిగ్రీ చదువుతున్న 18 నుంచి 27 ఏళ్లలోపు మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.15వేల వేతనంతో పాటు మధ్యాహ్న భోజనం, ఇతర అలవెన్సులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల వారు సర్టిఫికెట్లతో పాటు ఆధార్, పాన్‌కార్డులతో ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో హాజరుకావాలని పేర్కొన్నారు.

# ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేయాలి




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్లను రెగ్యులరైజ్ చేయాలని టీవీఏసీ జేఏసీ చైర్మన్ ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కా ర్యాలయ ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అ ధికారంలోకి రాక ముందు ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించడంతో పాటు రెగ్యులరైజ్ చే స్తామని హామీ ఇచ్చిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఏడాది పాలన పూర్తయియినప్పటికీ దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ బిల్లును ప్రవేశపెట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స మ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ వైసచైర్మన్ వజీర్, ఫైనాన్స్ కార్యదర్శి సదానంద్, సలీంపాషా, చంద్ర య్య, సంజీవ్, సతీశ్ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు అన్యాయం



**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** ఎస్సీ వర్గీకరణతో నేతకానీలకు అ న్యాయం జరిగిందని నేతకాని మహర్ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం స్వామి, ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ రామ్మూర్తి అన్నారు. న స్పూర్, శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో శనివారం మా ట్లాడారు. దామాషా ప్రకారం తమకు రావాల్సి న కోటాను తమకు కేటాయిం చాలన్నారు. ఎస్సీ వర్గీకరణ వివాదాస్పందంగా ఉన్నదని, ఇది భవిష్యత్తులో అస్థిత్వ పోరాటాలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత జాతులను బీజేపీకి తాకట్టు పెట్టేలా మందకృష్ణ మాదిగ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అణ గారిన వర్గాలకు అండగా ఉండాల్సిన ఆయన మనువాదులకు మద్దతు పలుకుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నేతకాని జనాభా ఎంత ఉందో కూడా తెలియని మాజీ ఎంపీ టొర్లకుంట వెంకటేశ్ నేత తమకు ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. నేతకాని హక్కులపై పోరాడడంలో విఫలమయ్యారని విమర్శించారు. తమ న్యాయమైన హక్కులు తమకు కల్పించకపోతే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో సత్తా చూపుతామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి జనగామ తిరుపతి, నాయకులు జాడి యేస య్య, జాడి కళ, ప్రేంకుమార్, సెగ్గెం చంద్రమ్మ, లక్ష్మి, రాము, తులసీరాం, బాపురావు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకున్న జిల్లా ఎస్పీ

### కడెం మండలంలో ఓ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల వెల్లడి

**ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** బాసర ట్రిపుల్ ఐటీని గత మూడు నెలల క్రితం దత్తత తీసుకున్న ఎస్పీ, దత్తత నుండి తప్పుకొన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. బాసర ట్రిపుల్ ఐటీలో తరచూ గతంలో ఆందోళనలు, విద్యార్థుల ఆత్మహత్యలతో వార్తలకు ఎక్కేది. అయితే గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ట్రిపుల్ ఐటీని దత్తత తీసుకోని ట్రిపుల్ వీసీ సహకారంతో విద్యార్థుల కోసం పలు అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని నింపారు. ఎస్పీ దత్తత తీసుకున్నప్పటి నుండి ట్రిపుల్ ఐటీలో ఎలాంటి ఆందోళనలు జరగలేదు. విద్యార్థులతో మమేకమై తరచూ ట్రిపుల్ ఐటీలో జరిగే సమావేశాలకు ఎస్పీ ప్రత్యేకంగా హాజరై విద్యార్థులతో మాట్లాడేవారు. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు నేరుగా ఎస్పీకే ఫోన్ చేసి చెప్పేవారట. దీంతో ట్రిపుల్ ఐటీలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఎస్పీ తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. పదో రోజుల క్రితం ఎస్పీ ట్రిపుల్ ఐటీ దత్తత నుండి తప్పుకోని వేరే పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు పరీక్షలు బాగానే రాశారు. అయితే ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో కొంతమంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఫలితాలు వచ్చాయి. దీంతో కొంతమంది విద్యార్థులు శుక్రవారం మేము పరీక్షలు బాగానే రాశామని ఎందుకు ఫెయిల్ చేశారని సంబంధిత అధికారిని నిలదీశారు. రివాల్యుయేషన్‌లో కొంతమంది విద్యార్థులు పాస్ అయ్యారు. దీంతో విద్యార్థులు ఆందోళనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలలుగా ప్రశాంతంగా ఉన్న ట్రిపుల్ ఐటీ మరోసారి వార్తలకు ఎక్కటం గమనార్హం. ట్రిపుల్ ఐటీ దత్తత నుండి ఇటివలే తప్పుకున్నట్లు ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. కడెం మండలంలో ఓ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# సాంకేతికతతో బోధన సులభతరం

### ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో డీఈవో ప్రణీత

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)** సాంకేతిక పరిజ్ఞానంతో బోధన సులభతరం చేయవచ్చని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని డీఈవో ప్రణీత అన్నారు. డిజిటల్ బోధనలో భాగంగా ఐఎఫ్పీ, ఎంఎల్ఎస్పై జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గెజిటెడ్ నంబర్-1 పాఠశాలలో ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. డిజిటల్ విధానంలో బోధించే అంశంపై మాస్టర్ ట్రైనర్లు అందించిన శిక్షణను ఆమె పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. విద్యాబోధనలో సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించుకోవాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో విద్యార్థులకు బోధిస్తూ విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా డీఈఓ సూచించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సుజాతా ఖాన్, మాస్టర్ ట్రైనర్లు ఎం.సవితా దేవి, ఎన్.నిరోజన తదితరులు పాల్గొన్నారు.



# విశ్వశాంతి యాగానికి ఏర్పాట్లు



**మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
పట్టణ పరిధిలో నిర్వహించే 86వ విశ్వశాంతి మహాయాగానికి చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ ఆధ్వర్యంలో శ్రీవైష్ణవ ఆయుత చండీ అతిరుద్రం, శ్రీసీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం విశ్వ శాంతి మహాయాగ మహోత్సవం ఈ నెల 15 నుంచి మార్చి 3 వరకు నిర్వహించనున్నారు. ఈమేరకు సీసీసీ నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారి ప్రక్కన యాగశాలను ఏర్పాటు చేస్తున్నారు. యాగశాల వద్ద పదివేల చండీ పారాయణములు, వెయ్యి హోమ గుండాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈనెల 26న మహాశివరాత్రి సందర్భంగా 24 గంటలు అహోరాత్ర అభిషేకములు, విశేష ఏకాదశ రుద్ర హోమము, లక్ష పార్థివ లింగార్చణ, కోటి బిల్వార్చన, పుష్పార్చణ, శ్రీఉమామహేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. యాగశాల వద్ద ప్రత్యేకంగా 50 అడుగుల శివ లింగం, కోదండ రామాలయం, గోవర్ధనగిరి శ్రీకృష్ణుని తాత్కాలిక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు తెలిపారు.



### ఘనంగా ఆంజనేయస్వామి
## ఆలయ వార్షికోత్సవం

**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని చింతకుంటవాడలో గల శివ పంచాయతన ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. కన్నుల పండువగా నిర్వహించిన యజ్ఞ, హోమ కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం లక్కడి జగన్మోహన్రెడ్డి సోదరులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవరశెట్టి రాజేశ్వర్, దొడ్ల రాజేశ్వర్, తాజ్ మోహన్ రెడ్డి, పోశెట్టి, గంద్రత్ రమేశ్, కందుల పండరి, గంద్రత్ రాజేశ్వర్, బాపు పాల్గొన్నారు.

### విద్యార్థిని చితకబాదిన
## వార్డెన్‌పై కేసు నమోదు

**ఇచ్చోడ, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
కోలా అడనందే కోతి ఆడదు.. బత్తం పట్టందే విద్యార్థులు వినరు ఇదే ఉపాధ్యాయుల నానుడి. ఇదీ దాశబ్ద కాలంలో విద్యా నేర్చుకున్న విద్యార్థుల స్థితి ఇదీ గతం. ప్రస్తుతం విద్యాశాఖ చిన్నారుల బోధన లో అనేక మార్పులు తీసుకోని వచ్చింది. వారి ఆత్మ నూన్యత, ఎదుగుదల విషయంలో, వారి ప్రవర్తనలో ప్రేమతో మార్పులు తీసుకోని రావాలి, బెత్తం వాడకుండా వారి ప్రవర్తనను మార్చేలా ఉపాధ్యాయులు నిత్యం వారితో మమేకం అయి చదువు పట్ల, క్రీడాలా పట్ల ఆసక్తి ని పెంపొందింప చేయాలి. నేటి విద్యా హక్కు చట్టంలోని ముఖ్య అంశాలు. కొట్టిన విద్యార్థులను ప్రభావం పడి చదువుపై ద్యాస తగ్గిపోతుంది. పాపం విద్యా హక్కు చట్టాన్ని మరచిన ఓ ప్రవైట్ పాఠశాల హాస్టల్ వార్డెన్ ఓ విద్యార్థిని ఇష్టారీతిన దండించడంతో కటాకటలు పాలయిన సంఘటన ఇచ్చోడ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం ఎస్సై తిరుపతి ఈ ఘటన విషయమై మాట్లాడుతూ విద్యార్థినీని దండించిన వార్డెన్‌పై విద్యార్థి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామన్నారు.

### బైక్‌తో ఎడ్లబండిని..
## ఢీకొని యువకుడి మృతి

**వాంకిడి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ఎడ్లబండి ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన వాంకిడి మండలం కోపగూడ గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోపగూడ గ్రామానికి సీడాం మంగు (35) మృతి చెందినట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. మేస్త్రి పనులు చేస్తు జీవనం సాగిస్తున్న మంగు శుక్రవారం రాత్రి తన పనులు ముగించుకుని బైక్ పై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో పాటగూడ గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## చంద్రపూర్‌కు చెందిన ఇద్దరు బైక్ దొంగల అరెస్ట్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని రవీంద్రనగర్కు చెందిన రాజేశ్వర్ బైక్ ఈనెల 2న చోరీకి గురైంది. బాధితుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఐ సునీల్ కుమార్ కేసు నమోదు చేశారు. శనివారం వాహన తనిఖీల్లో భాగంగా పట్టణంలోని తిర్పెల్లి శ్మశానవాటిక సమీపంలో పోలీసులు తనిఖీ చేస్తుండగా బైక్‌ను ఎత్తుకెళ్లిన ఇద్దరు దుండగులు పోలీసులను చూసి వాహనాన్ని వదిలి పారిపోయారు. వారిని వెంబడించి పట్టుకుని విచారించగా బైకు దొంగలించినట్లు ఒప్పుకున్నారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా కోర్పణకు చెందిన పేర్కారే ప్రదీప్, నాగిడ్కు చెందిన జాగేశ్వర్ నాన్నావర్ అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించారు. సీఐ వెంట ఎస్సైలు అశోక్, పద్మ, సతీశ్ తదితరులు ఉన్నారు.



## ఎస్సీల వర్గీకరణపై మాదిగల సంబరాలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాల్లో భాగంగా ఆదిలాబాద్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డప్పులతో దండోరా మోగించిన మాదిగలు సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చెంద్రయ్య ముందుగా గ్రామ పెద్దలు మాదిగకుల పెద్దలతో కలిసి డప్పులతో ర్యాలీగా వచ్చి డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించగ అనంతరం చంద్రయ్య మాట్లాడుతూ 30 సంవత్సరాల కల కాంగ్రెస్ వల్ల సాధ్యం అయిందని, దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని, మాదిగల విషయం లో ఎన్ని ప్రభుత్వాలు మారిన పట్టించు కున్న వారు లేరని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద కృష్ణ మాదిగ ఉద్యమ కృషికి వర్గీకరణ ఫలితం వచ్చిందని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి రాజకీయ జీవతంలో ఆయన ఎదిగిన ప్రతి చోట మాదిగలు ఆయనకు తోడుగా నిలిచారనీ అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిరుదుల లాజర్, సామాజిక కార్యకర్త అరకిల్ల అశోక్, బిక్కి గంగన్న, దర్శనల నగేష్, కొత్తూరీ లక్ష్మణ్, నక్క రాందాస్, నరేష్, ఆశన్న,డప్పు కళాకారులూ, మొదలగు మాదిగ ప్రజలు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం
## ఉపయోగించి విద్యాబోధన చేయాలి




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యాబోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గమానియల్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంట్రాక్టివ్ ప్లాట్ పానెల్ బోర్డు ఏ విధంగా వినియోగించాలి, ఆడియోలు, వీడియోలు విద్యార్థులకు ఎలా చూపించాలనే అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు చాక్‌పీస్ వాడకుండా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి విద్యార్థులకు విద్యను అందించాలన్నారు. ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యా నల్తో గణితం, భౌతిక, జీవ శాస్త్రం సులువుగా అర్థమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ భరత్, రవికుమార్ లాలాజీ, రాజు, శాంతి కుమార్, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## కంది కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నార్నూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
కందుల కొనుగోళ్లకు సంబంధించి మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఈ సీజన్‌లో కేవలం నాలుగు కేంద్రాలను మాత్రమే ఏర్పాటు చేయాలని అధికారులు తొలుత నిర్ణయించారు. గతేడాది ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ సారి సగానికి తగ్గించడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. దీంతో అధికారులు మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ సీఈవో అడే గణేశ్, ఏవో అవినాశ్ శనివారం ప్రారంభించి మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.7,550 చెల్లిస్తుందన్నారు.

### అంబేడ్కర్ సమాజ్ రత్న
## అవార్డుకు అశోక్ ఎంపిక

**వాంకిడి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రాకి చెందిన బీఎస్ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, సమతా సైనిక్ దళ్ ఆసిఫాబాద్ ఇన్చార్జి దుర్గం సందీప్ బీఆర్ అంబేద్కర్ సమాజ్ రత్న రాష్ట్రీయ అవార్డుకు ఎంపికైనట్లు అఖిల భారత గురు రవిదాస్ సమతా పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మధు శనివారం తెలిపారు. గురురవిదాస్ 648వ జయంతి సందర్భంగా 12న ఆదిలాబాద్‌లో అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ముగిసిన 'నవోదయ' పరీక్ష

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
జవహర్ నవోదయ పాఠశాల, కళాశాలల్లో తొమ్మిదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి జిల్లాలో శనివారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ పార్వతి తెలిపారు. పరీక్ష నిర్వహణకు జిల్లాలో 8 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 9వతరగతిలో ప్రవేశానికి 11:15 గంటల నుంచి 1:45 వరకు నిర్వహించిన పరీక్షకు 1,579 మందికిగానూ 1,225 మంది హాజరు కాగా 354 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించిన ఇంటర్ పరీక్షకు 1,007 మంది విద్యార్థులకుగానూ 730 మంది హాజరు కాగా 277 మంది గైర్హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు.

- జిల్లాలో పెరుగుతున్న అసాంఘిక చర్యలు
- దాడులతో భయానక వాతావరణం
- ఆందోళన కలిగిస్తున్న వరుస ఘటనలు
- పెరిగిన సెటిల్‌మెంట్‌లు..
- వసూళ్లు, దాడులకు తెగబడుతున్న రౌడీమూకలు
- కత్తులతో సంచారం.. ఆటోలు, బైక్‌లపై ప్రయాణం
- నామమాత్రంగా పోలీస్ అటెండెన్స్
- మొగ్గలోనే తుంచేయాలని విజ్ఞప్తులు
- సమాచారం ఇవ్వలంటున్న పోలీసులు



# రెక్కలు విప్పుతున్న రౌడీయిజం

**మంచిర్యాల జిల్లాలో రౌడీయిజం రెక్కలు విప్పుతున్నదా..? నల్లనేలలో మరుగునపడిన రక్తచరిత్ర మళ్లీ పురుడుపోసుకుంటున్నదా..? కత్తుల కోలాటానికి మరోసారి మంచిర్యాల నగరం ప్రత్యక్ష సాక్షి కాబోతున్నదా..? అన్న ప్రశ్నలకు ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు అవుననే సమాధానం ఇస్తున్నాయి.. ఇటీవల రెండు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పరస్పర దాడులకు పాల్పడం.. ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలతో పాత రౌడీల పేర్లు చెప్పుకుని కొందరు యువకులు నయా గ్యాంగులకు తెరతీశారని తెలుస్తున్నది.. కత్తులతో సంచరిస్తూ.. ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్న అల్లరి మూకలు అదును చూసి, గ్యాంగులతో కలిసి ప్రత్యక్షదాడులకు పాల్పడుతున్నాయి. ఇటీవల వరుసగా జరుగుతున్న సంఘటనలు సామాన్య ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రౌడీ గ్యాంగ్‌లను మొగ్గదశలోనే తుంచివేయాలన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.**

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

వ్యక్తిగత కక్షలు, భౌతిక దాడులతో జిల్లా కేంద్రం అట్టుడుకుతోంది. ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్న అల్లరి మూకలు అదును చూసి, గ్యాంగులతో కలిసి ప్రత్యక్షదాడులకు పాల్పడుతున్నాయి. ఇటీవల వరుసగా జరుగుతున్న సంఘటనలు సామాన్య ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఎప్పుడు, ఎవరిపైన దాడులు జరుగుతాయో తెలియని ఆందోళనకర పరిస్థితులు నెలకొనగా శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. పోలీసులకు పరస్పర ఫిర్యాదులు చేస్తుండటంతో ఎవరిపై ఎవరు దాడి చేసి కొట్టారో అర్థంకాని గందరగోళ పరిస్థితులు ఉన్నాయి. తాజాగా బెల్లంపల్లి కాల్ టేక్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో కొందరు వీరంగం సృష్టించారు. ఓ వ్యక్తిపై బీరు సీసాలతో దాడి చేసి బార్‌లో బీభత్సం సృష్టించడం కలకలం రేపింది. గతంలోనూ చేపల మార్కెట్‌లో బీజేపీ సీనియర్ నాయకుడు మిట్టపల్లి జయరామారావుపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి కొట్టారు. దాడి కాంగ్రెస్ పార్టీ నాయకుల పనేని పేర్కొంటూ బీజేపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, తమకు సంబంధంలేని గొడవను ఆపాదించడాన్ని తీవ్రంగా పరిగణించిన కాంగ్రెస్ నాయకులు బీజేపీ నేతలపై చర్యలు తీసుకోవాలంటూ డీసీపీ భాస్కర్‌కు ఫిర్యాదు చేశారు.

**పెరిగిన సెటిల్‌మెంట్‌లు....**

జూదం, వ్యభిచారం, సెటిల్‌మెంట్లు, గంజాయి వినియోగం, మారణాయుధాల వాడకం జిల్లా కేంద్రంలో పెరిగిపోయింది. స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి అక్రమార్కులు వచ్చి ఇక్కడ దందాలు నిర్వహి స్తున్నారు. ఎదురు తిరిగిన వారిని మారణాయుధా లతో చంపేస్తామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కత్తులు, తల్వార్‌లు, తుపాకులు, ఇతర మారణాయుధాలతో సంచరిస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతున్నారు. నిత్యం ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతుండటం హింసాకాండను తలపిస్తోంది.

**దాడులతో భయానక వాతావరణం....**

మంచిర్యాల పట్టణంలో అభివృద్ధితోపాటు అసాం ఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. జనాభా పెరు గుతుండటంతో అక్రమ దందాలు కూడా అడ్డగోలుగా విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ బిజినెస్ కొత్తపుంతలు తొక్కుతోంది. ప్రభుత్వ స్థలాలు, పట్టా భూములను కబ్జా చేయడం, అందులో అక్రమ నిర్మా ణాలు చేపట్టడం, ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేయడం పెరిగిపోవడంతో పట్టణంలో భయానక వాతావరణం నెలకొంది.

**ఇటీవల చోటుచేసుకున్న కొన్ని సంఘటనలు...**

బీఆర్ఎస్ నాయకుడు గడప రాకేష్‌పై జూన్ 2న హైటెక్‌సిటీ సమీపంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హాకీ స్టిక్స్‌తో దాడి చేశారు. అనంతరం రాకేష్‌పై దాడిచేసి నట్లుగా భావిస్తున్న వారిపైనా పరస్పర దాడులు జరిగాయి.

◆ పట్టణంలోని తిలక్‌నగర్‌లో బతుకమ్మ సంబరాల సందర్భంగా కొందరు యువకులు ప్రత్యర్థి వర్గానికి చెందిన ఇద్దరు యువకులపై దాడికి పాల్పడ్డారు. పాతగొడవల కారణంగా దాడులకు పాల్పడగా పోలీసులు అరెస్టు చేసి, జైలుకు పంపారు.

◆ హమాలివాడ సప్తగిరి కాలనీలో తోట విశాల్ అనే యువకుడిపై స్థానికులు కొందరు దాడి చేసి కొట్టారు.

◆ అశోక్‌రోడ్డులో దుర్గామాత నిమజ్జనం సందర్భంగా శిరీష్ అనే వ్యక్తిపై డీజే సౌండ్ విషయంలో పలువురు వ్యక్తులు దాడి చేసి కొట్టారు.

◆ అక్టోబర్ 10న హమాలివాడలో పోతిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కోమటి సత్తయ్యలపై భూమి విషయంలో పలువురు వ్యక్తులు దాడికి పాల్పడి వెంట తెచ్చుకున్న తల్వార్‌తో చంపేందుకు ప్రయత్నించారు. అక్కడి నుంచి తప్పించుకున్న బాధితులు నేరుగా పోలీసులను ఆశ్రయించారు. ఘటనలో మంథని సమీపంలో జరిగిన న్యాయవాద దంపతుల హత్య కేసులో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ పాల్గొనడం కలకలం రేపింది.

◆ అదే నెల 14న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు ఇంటిలోకి ముగ్గురు ముసుగు ధరించిన వ్యక్తులు కత్తులతో చొరబడ్డట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా వాచ్‌మన్ అడ్డుపడటంతో అతనిపై దాడి చేసి పరారయ్యారు. నిందితులు ఇంకా పట్టుపడక పోగా ఎమ్మెల్యే ఇంట్లోకి దుండగులు ఎందుకు ప్రవేశించార నే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 3నెలలు గడిచినా ఎమ్మెల్యే ఇంట్లో చొరబడ్డ దుండగులను పోలీసులు ఇప్పటి దాకా పట్టుకోలేదు.

◆ అక్టోబర్ 18న హాజీపూర్ మండల మాజీ ఎంపీపీ రమాదేవి భర్త, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌పై కొందరు వ్యక్తులు దాడిచేసి గాయపరిచారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా ప్రత్యర్థివర్గం శ్రీనివాస్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

◆ డిసెంబరు 18న నస్పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అమ్ ఆద్మీ పార్టీ నాయకుడు నయీంపాష పైనా కొందరు దాడి చేసి తీవ్రంగా కొట్టారు.

## యువకుడిపై బీర్ సీసాలతో దాడి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాల్ టేక్స్ బార్ అండ్ రెస్టారెంట్‌లో శుక్రవారం రాత్రి మద్యం మత్తులో కొందరు వీరంగం సృష్టించారు. ఓ వ్యక్తిపై బీరు సీసాలతో దాడి చేసి బార్‌లో బీభత్సం సృష్టించడం కలకలం రేపింది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన అల్లి సాగర్ అతని స్నేహితులు కాల్ టిక్స్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఓ బార్ అండ్ రెస్టారెంట్లో మద్యం సేవిస్తున్నారు. అదే బార్‌లో తాండూర్‌కు చెందిన బండారి వంశీ కూడా అక్కడే మద్యం సేవిస్తున్నాడు. ఈ క్రమంలో గొడవ జరిగింది. అల్లి సాగర్ ఆయన అనుచరులు బీర్ సీసాలు పగలగొట్టి బండారు వంశీ పై దాడి చేశారు. ఈ సంఘటనలో బండారి వంశీకి తీవ్ర గాయాలు గాయాలయ్యాయి. గాయపడిన ఆయనను బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా భయాందోళనను సృష్టించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## రాముల గుట్టను దర్శించుకోవడం సంతోషంగా ఉంది

తాంసి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)

తాంసి మండలంలోని రాంనగర్‌లో ఉన్న శ్రీ రాముల గుట్టను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు స్వాగతం పలికి సన్మానించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాములగుట్టను దర్శనం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)

పట్టణంలోని చాంద మైదానంలో జోగు బోజమ్మ, ఆశన్న జ్ఞాపకార్థం జోగు ఫౌండేషన్ తరపున మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగు రామన్న క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారన్నారు.




# తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడిరచారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు. దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

**పీఆర్ గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా ..**

'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. ''పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా'' అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.

**అంత వరకు తెచ్చుకోకుండా ఉండాల్సింది..**

చైతన్య, సమంత పెళ్లైనా కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అం విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు. విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడిరది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానుల కోరుకున్నారు. సమంతతో విడాకులు తర్వాత నాగ చైతన్య శోభితతో రిలేషన్‌లో ఉన్నాడు. నాగ చైతన్య శోభితతో ఉన్న బంధాన్ని పెళ్లిగా మార్చుకున్నాడు. ఈక్రమంలోనే సైలెంట్‌తో శోభితను రెండో వివాహం చేసుకున్నాడు. సమంత ప్రస్తుతం ఒంటరికి ఉంటున్నారు. నాగ చైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. క్లైమాక్స్‌లో నాగ చైతన్య అద్భుతంగా నటించారని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమంతతో విడాకులు గురించి నాగ చైతన్య స్పందించారు. బ్రేకప్ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునని, నేను కూడా అనుభవించానని నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. నేను కూడా పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చాను.నేను సమంత ఒక్క రాత్రిలో ఈ నిర్ణయం తీసుకోలేదని, విడిపోదామనే పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఎన్నిసార్లు ఆలోచించామని, మా నిర్ణయం సరైంది అనుకున్న తర్వాతే మేము ఇద్దరం ఇష్టపడే విడిపోయమని నాగ చైతన్య తెలిపారు. విడాకుల తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నాము. అయ్యాము.. ఎవరి జీవితాలు వాళ్లు చూసుకుంటున్నామని చైతన్య పేర్కొన్నారు. అసలు ఇలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి వరకు తెచ్చుకోకూడదు.. కానీ అలా చేయాల్సి వచ్చింది.. ఏం జరిగినా ప్రతి దానికి ఓ కారణం ఉంటుందని నాగ చైతన్య సమంతతో జరిగిన డివోర్స్ గురించి చెప్పుకొచ్చారు.





# సౌత్ సినిమాలకు ఆదరణ లేదు..

టాలీవుడ్ స్టార్ హీరో అక్కినేని నాగార్జున హీరోగా 2002లో విడుదలైన 'మన్మథుడు' మూవీ అప్పట్లో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో నాగార్జున బ్రహ్మానందం మధ్య కామెడీ, పాటలు అప్పట్లోనే కాదు.. ఇప్పటికీ ఆడియన్స్‌ను అలరిస్తునే ఉంటాయి. ఇక ఈ మూవీలో ఫ్లాష్ బ్యాక్‌లో మహేశ్వరి పాత్రలో కనిపించిన హీరోయిన్ అన్షు అంబానీ.. దాదాపు 20 ఏళ్ల తర్వాత సందీప్ కిషన్ హీరోగా వస్తోన్న 'మజాకా' సినిమాతో రీఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అన్షు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అన్షు అంబానీ మన్మథుడు మూవీలో నటించే నాటికి ఆమె వయసు కేవలం 16 ఏళ్లు ఉండొచ్చని తెలిపారు. అయితే, ఆ వయసులో యాక్టింగ్‌ను కేరీర్‌గా చూడలేదని, అందుకే చదువుపై దృష్టి పెట్టాలని సినిమాలను వదిలేసి లండన్ వెళ్లిపోయినట్లు చెప్పారు. సైకాలజీ పూర్తి చేసి థెరపిస్ట్‌గా వర్క్ చేసినట్లు తెలిపారు. 2023లో మన్మథుడు మూవీ రీరిలీజ్ అయినప్పుడు ప్రేక్షకుల రియాక్షన్ చూసి హైదరాబాద్ వచ్చానన్నారు. ఈ సందర్భంగా కొన్ని పాడ్‌కాస్ట్‌లో పాల్గొనటంతో మళ్లీ తనకు సినిమా అవకాశాలు వచ్చాయని తెలిపారు. 'మజాకా' మూవీలో తన పాత్రకు మంచి ప్రాధాన్యత ఉందని, అయితే, యాక్టింగ్‌కు చాలా గ్యాప్ రావటంతో ఏమైనా తప్పులు ఉంటే అర్థం చేసుకోవాలని కోరారు. మన్మథుడు సినిమాకు తాను 13 రోజులు షూటింగ్‌లో పాల్గొంటే.. ఈ సినిమా కోసం ఏకంగా 60 రోజులు వర్క్ చేసినట్లు తెలిపారు. ఇక అన్షు లండన్ వెళ్లిన సమయంలో అక్కడ ఏదైనా ఏజెన్సీతో కలిసి వర్క్ చేయాలనుకున్నట్లు చెప్పారు. 28 ఏజెన్సీలు తన ప్రొఫైల్‌ను రిజెక్ట్ చేశాయని, 'నువ్వు ఏం సినిమాలు చేశావు?', 'ఆ సినిమా పేర్లు మేము ఎప్పుడూ వినలేదు?', 'నువ్వు ఎవరు?' అన్నట్లుగా మాట్లాడేవారని తెలిపారు. సౌత్ సినిమాలకు అంత విలువ లేదని, ఒకవేళ అప్పట్లో తాను ఒక్క బాలీవుడ్ సినిమా చేసిన గుర్తుపట్టే వాళ్లని అన్నారు. కాగా, త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్, రీతూ వర్మ జంట తెరకెక్కిన ఈ మూవీ ఈనెల 26న విడుదల కానుంది.



# మరో హీరోయిన్ దొరికేసినట్టే

## ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగు పెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.





# టైటిల్ కోసం కసరత్తు

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు.

# కుష్టు రహితమే లక్ష్యంగా అవగాహన

మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరి 30వ తేదీ నుంచి ఈ నెల 13వ తేదీ వరకు స్పర్శ్ పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి రోజున ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ, వార్డు సభల్లో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉండగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో విద్యా సంస్థల్లో, ప్రభు త్వ ఆస్పత్రులకు వచ్చే ప్రజలకు, వైద్య ఆరోగ్య శిబిరాలకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఏటా కుష్టువ్యాధి నిర్మూలన కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నా ప్రజల్లో దీనిపై అవగాహన రావడం లేదు. దీంతో వ్యాధిని పూర్తిగా నిర్మూలించలేక పోతున్నారు. దీంతో ఈ ఏడాది 'కలిసి మనం అవగాహన పెంచుకుందాం. అపోహలను దూరం చేద్దాం, కుష్టువ్యాధి బారిన పడిన ఎవరూ వెనుకబడి పోకుండా చూసు కుందాం' అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రజల్లోకి వెళు తోంది. ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కోసం పోస్టర్లు, కరపత్రాలు, ఫ్లెక్సీలను గ్రామాలు, పట్టణాల్లో అంటించి, అవగాహన కల్పిస్తున్నారు.






## సమస్యలు పరిష్కరించాలి

జైపూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
సింగరేణిలో అధికారుల సమస్యలు ప రిష్కరించాలని అధికారుల సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ కోరారు. శనివారం ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులుకు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సింగరేణిలో పీఆర్పీ 2022- 23 సంవత్స రానికి సంబంధించిన కోలిండియాలో జూన్ 2024లో చెల్లించినట్లు తెలిపారు. సింగరేణిలో చెల్లించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంస్థ భవిష్యత్తుకు పాటు పడాలని, ఫంక్షనల్ డైరెక్టర్ల పోస్టులు భర్తీ చేయాల న్నారు. అధికారుల సంఘం నాయకులు ఉన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
నిబంధనలు అతిక్రమించే వాహనదారులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని పలు ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ పోలీసులతో శనివారం వాహన తనిఖీలు చేప ట్టారు. 30 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ఈ సం దర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. కార్లు, ద్విచక్రవాహ నాలకు కంపెనీ ద్వారా వచ్చే సైలెన్సర్లు మాత్రమే విని యోగించాలన్నారు. వాటిని రూపాంతరం చేసి అమర్చుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. తొలిసారి సీజ్ చేస్తామని, మరోసారి పునరావృతమైతే క్రిమినల్ కేసుల నమోదుతో పాటు భారీ జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అలాగే నంబర్ ప్లేట్ లేని వాహనాల ను కూడా సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఇందులో ట్రాఫిక్ ఎస్సై దేవేందర్, సిబ్బంది ఉన్నారు.

## పీడీఎస్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు

ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్పీ జానకీ షర్మిల హెచ్చరించారు. బైంసాలో పట్టుబడిన పీడీఎస్ బి య్యం ఘటనపై ఆమె శనివారం ఓ ప్రకటన విడుద ల చేశారు. మహారాష్ట్ర నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న లారీ భైంసా పట్టణంలో కారును ఢీకొనడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిం దని పేర్కొన్నారు. పోలీసులు లారీ డ్రైవర్‌ను విచారించ గా, పొంతనలేని సమాధానాలు చెప్పడంతో, సమాచా రం తెలుసుకుని వెంటనే ప్రత్యేక బృందాన్ని బైంసాకు పంపినట్లు వెల్లడించారు. వారు పరిశీలించి అందులో 36 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రా మాల నుంచి పీడీఎస్ బియ్యం సేకరించి మహారాష్ట్ర లోని రహస్య ప్రదేశాల్లో సన్నబియ్యంగా మార్చుతున్నా రని, వాటిని తిరిగి బ్యాగుల్లో నింపి జిల్లాలో విక్ర యానికి తెస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కేసు విచారణ కోసం ఏఎస్పీ అవినాష్‌కుమార్కు బాధ్యతలు అప్పగించి నట్లు వెల్లడించారు. పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ ప్రాంతంలో అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు పనులు జరుగుతున్నందువల్ల ఆది వారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూ రల్ ఏఈ ఊర్మిల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గండి, గుడిగుడి, గోవింద్పూర్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీ ఎంల గోదాం వద్ద రక్షణ చర్యలు, ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూ నిట్లు, వీవీప్యాట్లను భద్రపర్చిన తీరును సీసీకెమెరాల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణ దిశగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భద్రత సిబ్బంది ఎల్లప్పుడూ అప్ర మత్తంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలు ఎల్లవేళలా పనిచేసేలా చూడాలన్నారు. సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు సునీల్, తహసీల్దార్ శ్యాంలాల్ పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో 'డిజైన్‌ప్లైది డ్రోన్స్' వర్క్‌షాప్



ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
ఆర్జీయూకేటీ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం, టీహబ్ ఐఐటీ హైదరాబాద్ సహకారంతో శనివారం ట్రిపుల్ ఐటీలో 'డిజైన్ ప్లై ది డ్రోన్స్'పేరిట ఐదు రోజుల వర్క్‌షాప్‌ను ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీదర్శన్, ఏవో రణధీర్ సాగితో కలిసి వీసీ, ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ గోవర్ధన్ మాట్లాడుతూ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో డ్రోన్ టెక్నాలజీలో అధునాతన పరిజ్ఞానంతో ఆవిష్కరణలు, పరిశోధన గురించి ప్రముఖ నిపుణులు డాక్టర్ కె. కృష్ణనాయక్, కేవీ ఈశ్వరమూర్తి, కె.నాగరాజు, సంతోష్‌లు విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. డ్రోన్ పరిణామం, రకాలు, ఏరోడైనమిక్స్ తదితర అంశాలను తెలియజేస్తారని పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా డ్రోన్ టెక్నాలజీ, సంబంధిత రంగాల్లో విద్యార్థుల కెరీర్ అవకాశాలు మెరుగుపరుస్తుందని కోఆర్డినేటర్ రాకేశ్ తెలిపారు. అసోసియేట్ డీన్స్, హెచ్‌డీ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
ఇంటర్ ప్రయోగ పరీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం కాగజ్‌నగర్ ప్రభుత్వ కళాశాల పరీక్ష కేంద్రాన్ని డీఐఈవో కళ్యాణి పరిశీలించారు. ఉదయం 9 నుంచి 12 గంటల వ రకు జరిగిన పరీక్షకు జనరల్ విభాగంలో 291 మందికి గానూ 278 మంది హాజరు కాగా 13 మంది విద్యార్థులు గైర్హాజర య్యారు. ఒకేషనల్‌లో164 మందికిగానూ 139 హాజరుకాగా 25 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2 నుంచి సాయం త్రం 5 గంటల వరకు జరిగిన పరీక్షకు జనరల్ విభాగంలో 241 మందికిగానూ 231 మంది హాజరుకాగా 10 మంది గై ర్హాజరయ్యారు. 241 మందికిగానూ 225మంది హాజరుకాగా 16 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆమె పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
అంబుగామ అటవీ ప్రాంతం నుంచి బైంసాకు తరలిస్తున్న కలపలారీని శనివారం రాత్రి మెదన్పూర్ గ్రామస్తులు పట్టుకు న్నారు. ఈ విషయమై ఎఫ్ఆర్వో హరితను వివరణ కోరగా.. పట్టాభూమి నుంచి రైతుల వద్ద కొనుగోలు చేసిన కలపను తరలిస్తున్న వాహనానికి అనుమతులు ఉన్నాయని తెలిపారు. అనుమతి పత్రాల్లో కలప తరలించి తేదీని దిద్దినట్లుగా ఉండ దంతో లారీని అడ్డుకున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. కలప లారీని బైంసా అటవీ కార్యాలయానికి తరలించామన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ ఎస్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ విమర్శించారు. నస్పూర్ శ్రీరాంపూర్‌లో శక్ర, శనివారాల్లో ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా 5వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్, రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్‌షిప్ లు, మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం విడ్డూర మన్నారు. స మావేశంలో జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మోహన్, జిల్లా, మండలాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### జిల్లా నూతన కమిటీ ఎన్నిక....

జిల్లా మహాసభల సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా నూతన కమి టీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఈదునూరి అభి నవ్, అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షురాలిగా శ్రావణి, సహాయ కా ర్యదర్శులుగా దినేష్, నిఖిల్, కమిటీ సభ్యులుగా హారిణి, హర్షిణి, శ్రీజ, హేమలత, రత్నవీన, సాయి, రాజ్ కుమార్, చరణసాయి, జయప్రకాశ్, భరత్ ఎన్నికయ్యారు.

## క్రీడల్లో రాణించాలి



నార్నూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఐటీ డీఏ డీడీ జాదవ్ వసంతరావు అన్నారు. మండల కేంద్రం లోని బాలికల ఆశ్రమ పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు ఉత్త మ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయా లన్నారు. అనంతరం విద్యార్థిని మౌనిక షాట్పుట్లో రాష్ట్ర స్థాయి పోటీల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో ఆమెను సన్మానించారు. నైపుణ్యాన్ని ప్రదర్శించడంలో కీలకపాత్ర పోషిస్తున్న పీడీ విశ్వనాథ్ను అభినందించారు. హెచ్ఎం విట్టల్, వార్డెన్ వనిత తదితరులు ఉన్నారు.

## పోలీసులకు వైద్య పరీక్షలు

మంచిర్యాల, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రంలో పోలీసులకు టచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కార్డియాలజీ స్క్రీనింగ్‌కు సంబంధించిన ఉచిత వైద్య శిబి రాన్ని పట్టణ సీఐ ప్రమోదారావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. డీసీపీ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల గుండెపో టుతో చనిపోతున్నవారు పెరుగుతున్నారన్నారు. ప్రతీ ఉద్యోగంలో ఒత్తిడి ఉంటుందని, సమర్థవంతంగా ఎదు ర్కొని ముందుకెళ్లాలని సూచించారు. మాస్టర్ హెల్త్ చెకప్ లో భాగంగా పోలీస్ అధికారులతో పాటు 40 ఏళ్ల పైబ డిన సిబ్బందికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రతీరోజూ 20 మంది చొ ప్పున దాదాపు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. శిబిరం నిర్వహించిన టచ్ ఆస్పత్రి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గుండె వైద్య నిపుణుడు రాజేశ్ బొర్కండే గుండె సంబంధిత వ్యా ధులపై పోలీసులకు అవగాహన కల్పించా రు. కార్యక్ర మంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, టచ్ ఆసుపత్రి వైద్యులు వికాస్, తిరుమల్ రావు, సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్లు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొడుకు మందలించాడని ఆత్మహత్య

కడెం, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)
కన్నకొడుకు మందలించాడని తండ్రి ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కొత్తూరి శంకర్(49)కు ఇద్దరు భా ర్యలు. మొదటి భార్య కుమారుడు మణికంఠ గత కొన్ని రోజులుగా భూమి పంపకం చేయాలని తండ్రిని కోరుతు న్నాడు. ఈ విషయమై ఈనెల 7న మణికంఠ తండ్రి శంకర్తో గొడవపడ్డాడు. మనస్తాపం చెందిన శంకర్ పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు.




# బహుముఖ ప్రజ్ఞాశాలి నూతి శివానంద్

- కళారంగంలో ప్రతిభ
- కార్టూనిస్ట్, రచయిత, కవి, జర్నలిస్టు, కళాకారుడిగా ప్రత్యేకత గుర్తింపు
- కార్మికక్షేత్రం బెల్లంపల్లిలో పుట్టి పెరిగిన శివానంద్
- తాజాగా ఆలిండియా తెలుగు కార్టూనిస్టుల డైరెక్టరీలో శివానంద్‌కు చోటు
- కార్మిక క్షేత్రం బెల్లంపల్లిలో పుట్టి పెరిగిన శివానంద్

**ఆయనో బహుముఖ ప్రజ్ఞాశాలి. కార్టూనిస్ట్, రచయిత, కవి, జర్నలిస్టు, కళాకారుడిగా ప్రత్యేకత చాటుకుంటున్నాడు నూతి శివానంద్. కార్మికక్షేత్రం బెల్లంపల్లిలో పుట్టి పెరిగిన ఆయన ప్రస్తుతం హైదరాబాద్లో ఉంటున్నారు. తనదైనశైలిలో గీసిన కార్టూన్ బొమ్మలతో అందరినీ ఆలోచింపజేస్తున్నారు. చిలిపిచేష్టల కార్టూన్ బొమ్మలు, పదునెక్కిన పదాలతో వీక్షకులను ఆకట్టుకుంటున్నాడు. తాజాగా ఆలిండియా తెలుగు కార్టూనిస్ట డైరెక్టరీలో చోటు సంపాదించుకుని మరో మెట్టుకు ఎదిగారు. కొన్నాళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నానికి చెందిన లాల్ పేరుతో కార్టూన్స్ వేసే సదాశివుని లక్ష్మణ రావు అనే సీనియర్ కార్టూనిస్ట్ ఆ డైరెక్టరీని రూపొందించారు. అంతటి ప్రాధాన్యత కలిగిన ఆ డైరెక్టరీలో ఇప్పటివరకు దాదాపు వందమంది వరకు మాత్రమే అవకాశం దక్కగా వీరిలో శివానంద్ ఒకరు. ప్రస్తుతం ఓ ప్రైవేట్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో వెలువడుతున్న మాసపత్రికలో ఎడిటర్గా పనిచేస్తూనే సామాజిక సమస్యలపై కార్టూన్లు గీస్తూ జన జాగృతికి పాటుపడుతున్నారు.**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

ఆల్ ఇండియా తెలుగు కార్టూనిస్ట్‌ల డైరెక్టరీలో బెల్లంపల్లి పట్టణానికి చెందిన నూతి శివానందంకు చోటు దక్కింది. బెల్లంపల్లిలో పుట్టి పెరిగిన శివానందం కార్టూనిస్ట్‌గా, కవిగా, రచయితగా, కళాకారుడిగా, జర్నలిస్ట్‌గా ప్రసిద్ధిచెందారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ టి.వి ఛానల్ ఆధ్వర్యంలో వెలువడుతున్న ఒక ప్రముఖ మాస పత్రికలో ఎడిటర్‌గా పని చేస్తున్నారు. వృత్తిలో బీజీగా ఉంటూనే సామాజిక సమస్యలపై కార్టూన్స్ వేస్తూ జనాన్ని జాగృతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వివిధ పత్రికలు, సంస్థలు నిర్వహించిన కార్టూన్ పోటీల్లో అనేక బహుమతులు గెలుచుకున్నారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వరుస కార్టూన్స్ వేసి ప్రభుత్వ శాఖలతో మన్ననలు పొందారు. మొదట్లో పూర్తి పేరుతో కార్టూన్స్ వేసిన శివానందం ప్రస్తుతం తమ ఇంటి పేరైన నూతి పేరుతో కార్టూన్స్ వేస్తున్నారు. బెల్లంపల్లిలో ఒక ప్రముఖ దినపత్రికకు విలేఖరిగా దాదాపు 11 సంవత్సరాలు పని చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొంత కాలం స్టాప్ రిపోర్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహంచారు. బెల్లపంపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు, ప్రెస్‌క్లబ్ కార్యాలయానికి మున్సిపాలిటి వారితో ఒక గది కేటాయించుకోవడానికి మిగితా జర్నలిస్టులతో కలిసి శివానందం కీలక పాత్ర పోషించారు.












కొన్ని స్వచ్ఛంద సంస్థలతో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు పొందారు. బెల్లంపల్లి పట్టణంలో కళారంగంపై ఆసక్తి ఉన్న యువకులను కూడగట్టుకొని యువస్పందన కళానికేతన్ అనే సాహితీ, సాంస్కృతిక సంస్థను 1980 దశకంలో స్థాపించారు. అనేక రాష్ట్రస్థాయి పరిషత్ పోటీల్లో శివానందం పాల్గొని ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ రచయిత, ఉత్తమ గాయకుడిగా అనేక బహుమతులు గెలుచుకున్నారు. యువస్పందన కళానికేతన్ ద్వారా అనేకమంది కళా



కారులను తీర్చిదిద్ది వారిలోని ప్రతిభను వెలికితీసి సమాజానికి అందించారు. కొందరు సినిమా రచయితలను, నటులను, దర్శకులను బెల్లంపల్లికి తీసుకువచ్చి ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. శివానందం అనేక సాంస్కృతిక, సాహిత్య పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఎంతో మంది ప్రముఖులతో సన్మానాలు, సత్కారాలు పొందారు. సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా యువస్పందన సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. మంచిర్యాల ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చదువుకున్న శివానందం కళాశాల ఎన్నికల్లో కల్చరల్ సెక్రటరీగా గెలుపొందారు. హైదరాబాద్ వెళ్లిన తర్వాత కొన్ని టి.వి ఛానల్స్ లో ప్రముఖ పత్రికలలో కీలకమైన బాధ్యతలు నిర్వహించారు. కొన్ని సినిమాల్లో, సీరియల్స్ లో నటునిగా, రచయితగా, దర్శకుడిగా పని చేశారు. ఫిలిమ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ వారికి లఘు చిత్రాలు, సీరియల్స్, డాక్యుమెంటరీలకు రచనా దర్శకత్వం వహించారు. పాటలు కూడా రాశారు. పాడారు. రాఘవేంద్రరావు, పి.చంద్రశేఖర రెడ్డి (బడిపంతులు ఫేమ్), అల్లాణి శ్రీధర్, మరికొందరు ప్రముఖ దర్శకుల వద్ద కో-డైరెక్టర్‌గా పని చేశారు. ఈటివిలో ప్రసారం అయిన అభిషేకం సీరియల్‌కు మాటలు రాసి దాసరి నారాయణరావు ప్రశంసలు పొందడమే కాకుండా ఉత్తమ మాటల రచయితగా అవార్డు అందుకున్నారు. ఐశ్వర్య కలశం, ఇంటింటా సంతోషం, ఆకుపచ్చ చందమామలాంటి పలు సీరియల్స్‌కు రచనా, దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. తిరుమల తిరుపతి దేవస్థానంవారి శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ కు రామానుజా చార్య, శ్రీమహాలక్ష్మి, పురాణగాథలు మరికొన్ని సీరియల్స్‌కు కూడా ప్రధాన బాధ్యతలు నిర్వహించారు. పత్రికా సంపాదకునిగా బాధ్యతలు నిర్వహిస్తూనే వీలుకలిగినప్పుడు, సెలవు దినాల్లో హైదరాబాద్ లోని ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ లలో ఆక్టింగ్, స్క్రిప్ట్ రైటింగ్, డైరెక్షన్ కోర్సులలో విద్యార్థులకు శిక్షణనిస్తూ తమ సేవలందిస్తున్నారు. ఉత్తరాల రచయిత నుండి ఎడిటర్ స్థాయికెదిగి పలురంగాల్లో సేవలందిస్తున్న నూతి శివానంద్‌ను పలువురు అభినందిస్తున్నారు.

---

### ఇక పక్కాగా చెరువు హద్దులు

# ఆక్రమణలకు చెక్

**జాయింట్ సర్వేతో అక్రమాలు తెరపైకి**
**ఆక్రమణదారుల్లో వణుకు**

**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చెరువుల పరిరక్షణకు కలెక్టర్ అభిలాష అభినవ్ నడుం కట్టారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, పురపాలక శాఖలు సమన్వయంతో జాయింట్ సర్వే చేయాలని ఆమె ఆదేశించారు. చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిలో ఆందోళన మొదలైంది. ప్రధానంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున గొలుసుకట్టు చెరువులు ఉన్నాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు ఉన్నాయి. వీటిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినట్లయితే పురపాలక పంచాయతీ శాఖల అనుమతులు లేకుండా ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని కూడా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది.

**జాయింట్ సర్వేతో అక్రమాలు తెరపైకి...**

ఇప్పటిదాకా నిర్మల్ గొలుసు కట్టు చెరువులతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువుల ఆక్రమణల పై ప్రభుత్వ శాఖల అధికారులు ఒకరి పై ఒకరు తోసుకొనే పరిస్థితి ఉండేది. అయితే కలెక్టర్ అభిలాష తాజాగా నాలుగు ప్రభుత్వ శాఖలతో జాయింట్ సర్వేకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో భారీగా అక్రమంగా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్న సుమారు 13 చెరువులకు సంబంధించి ప్రధానమైన ఆరు చెరువులు పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురయ్యాయి. చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు, పలు చెరువుల బఫర్ జోన్ పరిధిలో ఆక్రమణలు జరిగాయి. లాండ్ సర్వే అధికారులు గతంలో పలుసార్లు ఇచ్చిన నివేదికలు బుట్ట దాఖలు అయ్యాయి. అయితే ఈసారి సర్వే శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు కలిసి సర్వేకు దిగనున్నాయి. సర్వే నిర్వహణ తర్వాత పూర్తి స్థాయిలో జరిగిన అక్రమాలు తెరమీదకు వచ్చే అవకాశం ఉంది.

**ఆక్రమణదారుల్లో వణుకు...**

చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఆక్రమణదారులు కలెక్టర్ తాజా నిర్ణయం వణుకు పుట్టిస్తున్నది. పురపాలక సంఘాలతో పాటు జిల్లాలో గ్రామపంచాయతీలో అనుమతులు లేకుండా గృహ, వాణిజ్య సముదాయ నిర్మాణాలు చేపట్టి ఆ తర్వాత ఇంటి నెంబర్లు పొందిన వాటి సమాచారం సేకరించనున్నారు. ఇలాంటి నిర్మాణాలను నోటీసులు ఇచ్చి తొలగించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ శాఖలో జాయింట్ సర్వే సహా జిల్లా కలెక్టర్ కఠినంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆక్రమణ దారుల్లో ఆందోళన వ్యక్తం అవుతున్నాయి. ఆదేశాలు అమలు అయితే అక్రమ నిర్మాణాలు నేలకూలే అవకాశం ఉంది.



# హజ్ యాత్రికులు తెలంగాణ బాగోగుల కోసం ప్రత్యేక 'దుఆ' చేయాలి





**నిర్మల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రం నుండి పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు తెలంగాణ రాష్ట్ర మరింత అభివృద్ధి కోసం ప్రత్యేక 'దుఆ' చేయాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ గులాం అఫ్జల్ బియాబాని ఖుస్రో పాషా తెలిపారు. శనివారం నిర్మల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల హజ్ యాత్రికుల ప్రత్యేక శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

## శిక్షణా తరగతుల్లో రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ గులాం అఫ్జల్

అల్లాహు తాల హజ్ యాత్రకు వెళ్లే భాగ్యం మీకందరికీ కల్పించాడని, మీరంతా తెలంగాణ రాష్ట్ర అన్ని వర్గాల ప్రజలతో పాటు భారత దేశ ప్రజలందరినీ సన్మార్గాన్ని అన్వయించేలా ప్రార్థించాలని పేర్కొన్నారు. దేశంలో శాంతి కోసం ప్రత్యేకంగా ప్రత్యేక ప్రార్థనల్లో ఆ అల్లాకు వేడుకోవాలని గులాం అఫ్జల్ కోరారు. ఈ శిక్షణలో తెలుసుకున్న కీలక అంశాలను తూ.చా తప్పకుండా పాటించి తమ హజ్ యాత్రను పూర్తి చేసుకోవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమండ్ అలీ, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ముఫ్తి ఇలియాస్ అహ్మద్ ఖాస్మి, హజ్ కమిటీ కార్యనిర్వాహణాధికారి ఇర్ఫాన్ షరీఫ్, ఏఈఓ సయ్యద్ మజహర్ ఖాస్మి, కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అజహర్ హుస్సేన్,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు జునేద్ మెమన్, నిర్మల్ కాంగ్రెస్ కమిటీ పట్టణ అధ్యక్షులు మతిన్, హజ్‌కు వెళ్లే నాలుగు జిల్లాల హజ్ యాత్రికులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత పెద్దలు పాల్గొన్నారు.

# నేడు గూడెం సత్యదేవుడి కల్యాణం



**దండేపల్లి, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గూడెం శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి దేవాలయంలో కల్యాణ బ్రహ్మోత్సవంలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవానికి ఆలయం ముస్తాబైంది. ఆదివారం సాయంత్రం గోధూళిక సముహుర్తాన వైష్టవ సంప్రదాయం ప్రకారం వేదమంత్రోచ్చరణ నడుమ కల్యాణం నిర్వహించనున్నారు. వేలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అధికారులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా ఆలకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. రూ.500 చెల్లించి కల్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థానం ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం శేషవస్త్రాలు అందజేయనున్నట్లు ఈవో వెల్లడించారు. స్వామివారి కల్యాణంకు భక్తులు అధికసంఖ్యలో తరలి వచ్చి కల్యాణాన్ని తిలకించాలని కోరారు.

# ప్రజాసంక్షేమాన్ని మరచిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

## మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రజా సంక్షేమాన్ని మరిచి అభివృద్ధిని పక్కదోవ పట్టిస్తూ తన కబ్జాల వ్యాపారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటని, అలాగే ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగిరెలా శ్రేణులు కృషి చేయాలని బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో శనివారం మండల ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు జోగురామన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజల నుండి తీవ్ర అసంతృప్తి అట్టర్ ఫ్లాప్ అనే వరకు వ్యక్తమయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తే ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. కెసిఆర్ నాయకత్వంలో భారతదేశంలో రైతుబంధు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగిరెలా శ్రేణులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వేషన్లపై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పూర్తి అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు రాముని పేరు జపిస్తూ ఎన్నికలు ముగిశాక కబ్జాలను జపించడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. నేడు ఆదిలాబాద్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నేటికీ గ్రామాలలో కొనసాగుతున్నాయని వాటిని స్థానిక కాంగ్రెస్, బిజెపి నేతలు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం ప్రజల్లో హాస్యస్పదమవుతుందన్నారు. కార్యక్రమంలో మనోహర్, నారాయణ, నర్సింగరావు, జగదీష్, గోవర్ధన్, రాజన్న పాల్గొన్నారు.




# ముధోల్‌లో పురాతన నాణేలు లభ్యం

## 350 సంవత్సరాల కాలం నాటివిగా గుర్తింపు



**ముథోల్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బోయిగల్లీలో ఓ వ్యక్తి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు చేపడుతుండగా ఔరంగజేబు కాలం నాటి 92 నాణేలు బయటపడ్డాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే ముధోల్‌కు చెందిన లూటే మారుతి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం శుక్రవారం పునాది పనులు కూలీలతో చేపడుతున్నారు. ఐతే పునాది తవ్వుతుండగా ఒక మట్టి కుండా గడ్డపారకు తగిలి అందులోంచి నాణేలు బయట పడ్డాయి. దీంతో విషయం తెలుసుకున్న ఇంటి యజమాని లూటే మారుతి ఈ విషయం ముధోల్ ఎస్ఐ సంజీవ్‌కు తెలిపారు. ఆయన తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్‌లు నాణేలు బయట పడ్డ స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సంబంధిత నాణేలను తహసీల్దార్ శ్రీకాంత్‌కు అప్పజెప్పారు. పంచనామా నిర్వహించి ఈ నాణేలను స్వాధీనం పరుచుకొని ముధోల్ ఉపకోశాధి కార్యాలయంలో డిపాజిట్ చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ విషయం గ్రామంలో తెలియడంతో ప్రజలు వాటిని చూడడానికి గుంపులుగా ఎగబడ్డారు. సుమారు 350 సంవత్సరం కాలం నాటివిగా భావిస్తున్నారు. ఈ నాణేలు ఔరంగజేబు కాలం నాటివని పలువురు పేర్కొన్నారు.



# ముగిసిన ప్రాణప్రతిష్ఠ మహోత్సవం



**దిలావర్‌పూర్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కాల్వ పరిసర అటవీ ప్రాంతంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ కోనేటి పరిసరాల్లో ఏర్పాటు చేసిన ధ్యాన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ముగిశాయి. విగ్రహ, స్థల దాత ఆయిండ్ల చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉద యం తెల్లవారు జాము నుంచి వివిధ పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ధ్యా నాంజనేయ స్వామివారి అభిషేక పూజలను తిలకించడానికి సారంగపూర్, కుంటాల, నిర్మల్, లక్షణచాంద, సోన్ రాష్ట్ర నుంచి కూడా భక్తులు తరలివచ్చారు.

# ఎస్పీ వివాహ వేడుకలకు కలెక్టర్ దంపతులు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ గౌస్ ఆలం-సుందూష్ వివాహ (రిసెప్షన్) వేడుకలకు కలెక్టర్ దంపతులు రాజర్షి షా, నితికా పంత్ హాజరయ్యారు. ఈనెల 6న బీహార్లోని గయా జిల్లాలో పెళ్లి జరిగింది. అక్కడి దబోది ప్యాలస్ రిసార్ట్లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన వలీమా విందుకు జిల్లా అధికారులతో పాటు, ఇతర జిల్లాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లా నుంచి డీఎఫ్వో ప్రశాంత్ బాజీరావు పాటిల్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, సీఐలు కరుణాకర్ రావు, ప్రణయ్ కుమార్, భీమేష్, శ్రీనివాస్, సాయినాథ్, మురళి తదితరులున్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన కలెక్టర్

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 8 (ప్రభాత సమాచారం)**
నిత్యం పాలన పరమైన విధులతో బిజీగా ఉండే కలెక్టర్ వెంకటేశ్ దోత్రే చాక్పీస్ పట్టి విద్యార్థులకు గణితం పాఠాలు బోధించారు. శనివారం రెబ్బెన మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదోతరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు గణితంలోని లాగరిథంపై పలు ప్రశ్నలు అడిగారు. సులువుగా అర్థమయ్యేలా చాక్పీస్ పట్టి బ్లాక్ బోర్డుపై పాఠాలు భోదించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రిజిష్టర్లు, రికార్డులు, భూ భారతి దరఖాస్తులు పరిశీలించారు.